RBI/2016-17/310 మే 25, 2017

FIDD.CO.LBS.BC.No.30/02.08.001/2016-17

ఛైర్‌మెన్ & మానేజింగ్ డైరెక్టర్లు
అన్ని లీడ్ బ్యాంకులు

అయ్యా/అమ్మా,

**అరుణాచల్ ప్రదేశ్‌రాష్ట్రంలో క్రొత్త జిల్లాల ఏర్పాటు - లీడ్ బ్యాంకు బాధ్యత అప్పగింత**

అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వం, వారి గెజెట్ నోటిఫికేషన్ తేదీ మార్చ్ 3, 2014 ద్వారా, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు క్రొత్త జిల్లాలు ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ఈ క్రొత్త జిల్లాల లీడ్ బ్యాంక్ బాధ్యత క్రింద సూచించిన విధంగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అప్పగించాలని నిశ్చయించబడింది:

| **క్రమ సంఖ్య** | **క్రొత్తగా సృష్టించిన జిల్లా** | **పాత జిల్లా** | **క్రొత్తగా సృష్టించిన జిల్లాల పరిధిలోని పరిపాలిత ప్రదేశాలు** | **లీడ్ బ్యాంకుగా నియమించబడ్డ బ్యాంక్** | **క్రొత్త జిల్లాకు కేటాయించిన 'వర్కింగ్ కోడ్'** |
|---|---|---|---|---|---|
| 1 | కురుంగ్ కుమే | కురుంగ్ కుమే | (i) కోలరియాంగ్<br>(ii) న్యాపిన్<br>(iii) పాటుక్<br>(iv) సంగ్రామ్<br>(v) పార్సి పార్లో<br>(vi) సర్లి<br>(vii) దామిన్<br>(viii) ఫస్సాంగ్<br>(ix) న్యోబియా | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 114 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | (x) పోలోస్పాంగ్<br>(xi) పనియా సాంగ్ | | |
| 2 | క్రా దాడి | కురుంగ్ కుమే | (i) జామిన్<br>(ii) పానియా<br>(iii) తాలి<br>(iv) పాలిన్<br>(v) యాంగ్టే<br>(vi) చాంబాంగ్<br>(vii) గాంగ్టే<br>(viii) తరక్ లాంగ్డి<br>(ix) పిప్సోరాంగ్ | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 385 |
| 3 | సియాంగ్ | ఈస్ట్ అండ్ వెస్ట్ సియాంగ్ | (i) న్యేబో<br>(ii) బోలెంగ్<br>(iii) రమ్‌గాంగ్<br>(iv) పాంగిన్<br>(v) కాయింగ్<br>(vi) రీగా<br>(vii) రెబో-పెర్గింగ్<br>(viii) కెబాంగ్<br>(ix) పాయుమ్<br>(x) జోమ్లో మోబుక్ | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 384 |
| 4 | ఈస్ట్ సియాంగ్ | ఈస్ట్ సియాంగ్ | (i) పాసిఘాట్<br>(ii) నారి<br>(iii) మెబో<br>(iv) రక్సిన్ | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 094 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | (v) కోయు<br>(vi) బిలాత్<br>(vii) న్యూ సెరెన్<br>(viii) ఓయాన్<br>(ix) కోరా<br>(x) నామ్‌సాంగ్<br>(xi) యాగ్రుంగ్ | | |
| 5 | వెస్ట్ సియాంగ్ | వెస్ట్ సియాంగ్ | (i) ఆలో<br>(ii) మెచుకా<br>(iii) బాసార్<br>(iv) యోమ్‌చా<br>(v) కంబా<br>(vi) లికాబాలి<br>(vii) లిరోమోబా<br>(viii) గెన్‌సి<br>(ix) తిర్బిన్<br>(x) తాటో<br>(xi) మోనిగాంగ్<br>(xii) దారక్<br>(xiii) కాంగ్‌కు<br>(xiv) పీడీ<br>(xv) న్యూ దారింగ్<br>(xvi) బాగ్రా<br>(xvii) సిబే<br>(xviii) కోంబో | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 093 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | (xix) నిక్టే | | |
| 6 | లోహిత్ | లోహిత్ | (i) తేజు<br>(ii) వాక్రో<br>(iii) సున్‌పురా | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 092 |
| 7 | నామ్ సాయ్ | లోహిత్ | (i) నామ్‌సాయ్<br>(ii) లేకాంగ్ (మహదేవ్‌పూర్) ఇండియా<br>(iii) చోంగ్‌కామ్<br>(iv) లాతావ్<br>(v) పియాంగ్<br>(vi) అప్పర్ లేకాంగ్ (sic) | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | 386 |

2. గెజెట్ నోటిఫికేషన్‌లో "లోవర్ సియాంగ్" పేరుతో క్రొత్త జిల్లా ప్రకటించినా, దాని సరిహద్దులు, పరిపాలిత ప్రదేశాలు ఇంకా ఖరారు చేయబడలేదు. ఈ కారణంగా, అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వ సందేశం ప్రకారం ఈ జిల్లా క్రియాశీలము కాలేదు. అందువల్ల, ఈ జిల్లా లీడ్ బ్యాంక్ బాధ్యత వేరుగా అప్పగించబడుతుంది.

3. జిల్లా 'వర్కింగ్ కోడ్‌లు' బ్యాంకుల BSR నివేదికల కొరకై ఈయబడినవి.

4. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఇతర జిల్లాల లీడ్ బ్యాంక్ బాధ్యతలలో ఏ మార్పూ లేదు.

మీ విధేయులు,

(అజయ్ కుమార్ మిశ్రా)
చీఫ్ జనరల్ మానేజర్